నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

ములుగు
జయశంకర్ భూపాలపల్లి

సోమవారం 30 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 30, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు PAGES : 12

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే..

**బీఆర్‌ఎస్‌ది నిరుపేదల మ్యానిఫెస్టో**

సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం
మూడోసారి ముఖ్యమంత్రి అవడం ఖాయం
తనను ఆశీర్వదించి అభివృద్ధికి పట్టం కట్టండి
ప్రజల కష్టసుఖాల్లో తోడుంటా..
ములుగు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
కమలాపురంలో వడ్డెర సంఘ ఆత్మీయ సమావేశం
వివిధ పార్టీల నుంచి
400 మంది బీఆర్‌ఎస్‌లో చేరిక

8


వడ్డెర సంఘం ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

**నాలుగేళ్లలో 8.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

- ములుగు జిల్లాలో 30వేల మంది రైతులకు రూ.1,633కోట్ల చెల్లింపులు
- ఈ ఏడాది వడ్ల కొనుగోళ్లకు రంగం సిద్ధం.. 1.90లక్షల టన్నుల సేకరణే లక్ష్యం
- నవంబర్ మొదటి వారంలో ప్రారంభం కానున్న కొనుగోలు కేంద్రాలు
- మొత్తం 155 కేంద్రాలకు ఏర్పాట్లు.. అందుబాటులో 20లక్షల గన్నీ బ్యాగులు

రైతన్నలకు అండగా ప్రభుత్వం

# దండిగా ధాన్యం..





2లో

స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగ చేసి రైతులకు అండగా నిలిచారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ములుగు జిల్లాలో వరిని దండిగా పండిస్తున్నారు. 2019 నుంచి ఇప్పటి వరకు 8.53లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి రూ.1,632,87,89,941ను వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ వానకాలంలో సుమారు 55వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయగా, 1.90లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. పౌర సరఫరాలశాఖ ఆదేశాలతో జిల్లాలో 155 ధాన్యం కొనుగోలు కేంద్రాలను నవంబర్ మొదటి వారంలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అవసరమైన గన్నీ బ్యాగులను సిద్ధంగా ఉంచారు. కాగా 'ఏ' గ్రేడ్ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ.2060, సాధారణ రకానికి రూ.2040 చొప్పున మద్దతు ధరను ప్రకటించింది.

-ములుగు, అక్టోబర్ 29 (నమస్తేతెలంగాణ)

# బీసీలకు మొండి చేయి



IV

- మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ
- వెనుకబడిన వర్గాలకు మళ్లీ అన్యాయం
- ఈ సారి ఎక్కువ సీట్లు ఇస్తామని ప్రకటనలు
- ఉమ్మడి జిల్లాలో ఈ వర్గానికి ఒక్కటే సీటు
- 2018 ఎన్నికల్లో మూడు స్థానాల్లో చాన్స్
- కాంగ్రెస్‌పై మండిపడుతున్న బీసీ వర్గాలు

బీసీలకు రాజకీయంగా అవకాశాలు తగ్గించిన కాంగ్రెస్‌పై ఈ వర్గం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. మొన్నటిదాకా అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ టికెట్లు ఇస్తామని ప్రకటిస్తూ వచ్చిన హస్తం పార్టీ అధిష్టానం మొండి చేయి చూపించడంపై విమర్శన అస్త్రాలు ఎక్కుపెడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మొత్తంలో ఒక్క సీటునే కేటాయించడంపై బీసీ వర్గాలు మండిపడుతున్నాయి. పైసలు, పలుకుబడి ఉన్న వర్గాలకే టికెట్లు ఇచ్చి, వెనుకబడిన వర్గాలకు మళ్లీ అన్యాయం చేసిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో బుద్ధి చెబుతామని బీసీ నాయకులు హెచ్చరిస్తున్నారు.

- వరంగల్, అక్టోబర్ 29(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

కుగ్రామంగా ఉన్న భూపాలపల్లిని సీఎం కేసీఆర్ సహకారంతో మున్సిపాలిటీగా, జిల్లాగా మార్చి ఊహించని అభివృద్ధి చేశామని, మళ్లీ గెలిచిన వెంటనే మాస్టర్ ప్లాన్‌తో సమగ్ర అభివృద్ధి చేస్తా'నని భూపాలపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని జంగేడు, పుల్లూరు రామయ్యపల్లి వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించానని, బస్తీ దావఖాన, మెడికల్ కళాశాల, 100 పడకల దవాఖాన ఏర్పాటు చేయించానన్నారు. ఈసారి ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం 22వ వార్డు లక్ష్మీనగర్‌లో పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్యతో కలిసి ప్రారంభించారు.

-జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 29(నమస్తే తెలంగాణ)


జంగేడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి కోలాటాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

# భూపాలపల్లి అభివృద్ధికి మాస్టర్ ప్లాన్..

ఇప్పటికే పట్టణ రూపురేఖలు మార్చినం.. గెలిచిన వెంటనే మరింత అభివృద్ధికి ప్రణాళిక
ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయిస్త.. ఇప్పటికే బైపాస్ రోడ్డు పనులు ప్రారంభం
కోట్లాది రూపాయలతో జంగేడును అభివృద్ధి చేశా.. పార్టీ మారే వాళ్లతో ఇబ్బంది లేదు
ఎన్నికల ప్రచారంలో గండ్ర వెంకటరమణారెడ్డి
22వ వార్డులో పార్టీ కార్యాలయం ప్రారంభం
పాల్గొన్న నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య

8లో